గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

ముషీరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న గణేష్ నవ రాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని బీజేపీ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్ అన్నారు. శనివారం ముషీరాబాద్ డివిజన్‌లోని భరత్‌నగర్‌లో వివేకా నంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్మాణ పూజ నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా హాజరైన భరత్‌గౌడ్ మాట్లాడుతూ... శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొం దించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధానకార్య దర్శి ఆలే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి : టీపీసీసీ

ముషీరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ సయ్యద్ మోహినొద్దీన్ అన్నారు. ప్రజాపథంలో కొత్త రేషన్‌కార్డులు మంజూరైన వారితో సయ్యద్ మోహినొద్దీన్ బడీమసీదు వద్ద మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ సంబంధిత శాఖల అధికారు లతో మాట్లాడి ప్రజాలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్‌పార్టీ నాయకులు నజీర్, రహీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆప్

కవాడిగూడ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య యోధులను కవచా లుగా వాడటం మానుకోవాలని, సీఎం రేవంత్‌రెడ్డి గాంధీ, నెహ్రూ కోట్స్ చెప్పు కుంటూ ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఆమ్‌ఆద్మీపార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బుర్రా రాముగౌడ్ ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిజమైన గౌరవం అంటే వారి ఆధ్మాత్మిక విలువలను అనుసరించడమేగాని, పోరాట యోధుల పేరుతో విఫలపాలనను కప్పిపుచ్చడం కాదన్నారు. తెలంగాణ ప్రజలుఉద్యమం చేసింది ఉద్యోగాలు, విద్య, న్యాయ కోసమేనని కాని మరో రాజకీయ నాయకుడి పబ్లిసిటీ షో కోసం కాదని అన్నారు. ఇలాంటి ప్రచారాలు మానుకొని ప్రజలకిచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు.

ట్యాంక్‌బండ్‌పై సుష్మాస్వరాజ్, ప్రొ.జయశంకర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలి

అంబర్‌పేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్, కేంద్ర మాజీమంత్రి సుష్మాస్వరాజ్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటుచేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రూబీస్టీవెన్‌సన్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన అంబర్‌పేటలో విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 తొలిదశ ఉద్యమం, అనంతరం 2001లో జరిగిన మలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. అదేవిధంగా సుష్మాస్వరాజ్ పార్లమెంట్‌లో తెలం గాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ బిల్లు ఆమోదించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. వీరిద్దరి విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం చేయాలి



రాంనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కోరారు. ఈ మేరకు అయనకు మూఢ నమ్మకాల నిర్మూలన సాధన సమితి కన్వీనర్ రమేష్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి జి.శంకర్, విజ్ఞానదర్శిని అధ్యక్షుడు ఆదంరాజు, జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షురాలు స్వరాజ్యలక్ష్మి శనివారం వినతిపత్రం సమర్పించారు.

'గమ్యం, నేను, అమ్మ, నా పెద్ద స్వప్నం' ఆవిష్కరణ

రాంనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బాగ్‌అంబర్‌పేట సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ సీనియర్ సిటిజన్స్ పార్కులో కాలనీ ఉపాధ్యక్షుడు సుధాకర్‌రావు అధ్యక్ష తన శనివారం జరిగిన సభలో మాస్టర్ నైతిక్ రచించిన స్వీయ కథ గమ్యం, నేను, అమ్మ, నా పెద్ద స్వప్నం ఆంగ్ల పుస్తకాన్ని స్వాతంత్ర్య సమరయోధుడు నైతిక్ ముత్తాత కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎస్‌వీ.సత్యనారాయణ, సీహెచ్.వేణుగోపాలరెడ్డి, బి.శేఖర్‌రెడ్డి, అరసం రాష్ట్ర ప్రధా నకార్యదర్శి రాపోలు సుదర్శన్, కందిమళ్ల సావిత్రి, విజయలక్ష్మి, ఉషా, కల్యాణి, పార్వతి, పుష్ప, యాదగిరి, నాగేశ్వరరావు, మధుసూదన్, సుబ్బారావు, శర్మ, సుధా కర్, హరిప్రసాద్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ నీలా శ్రీధర్‌కు ప్రతిభా పురస్కారం ప్రదానం

నల్లకుంట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాలుగా కళ, సేవా రంగాలకు అందిస్తున్న నేపథ్యంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు, వాసవీ ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్‌ను సత్కరించారు. వాసవీ సేవా కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభా పురస్కారం అందజేశారు. వాసవీ సేవాకేంద్రం సలహాదారు ఆలంపల్లి రవికుమార్, నాయకులు కొల్హాపూర్ రమేష్‌గుప్తా, కాసన గొట్టు రాజశేఖర్‌గుప్తా, చీకటిమర్ల అశోక్‌కుమార్, ఇల్లూరి నరేందర్ డా.నీలా శ్రీధ ర్‌కు శాలువాకప్పి జ్ఞాపిక, పూలబొకే అందజేసి, సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ కవి, దివంగత నీలా జంగయ్య నాడు తనదైన రచ నలతో వెలువరించిన సాహిత్యం స్ఫూర్తిగా తీసుకుని ఆయన తనయుడు నీలా శ్రీధర్ అటు కళ, ఇటు సేవా రంగాలలో కృషి చేయడం అభినందనీయమన్నారు.


మల్లేష్ హత్యకు కారకులైన వారిని అరెస్ట్ చేయాలి

రాంనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం కిషన్‌రావుపేట గ్రామంలో ఎస్సీ నేతకాని కులానికి చెందిన నల్లూరి మల్లేష్ హత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ప్రొఫెసర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ హత్యలో అమ్మాయి తల్లిదండ్రులు, కుట్రదారులు పాల్గొన్నారని ఆరోపించారు. వీరిని వెంటనే అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. నిందితులను స్థానిక డీఎస్పీ రక్షిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రొఫె సర్ చక్రధర్‌రావు, న్యాయవాది రఘునాథ్; ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, ప్రొఫె సర్ వెంకటదాస్, ప్రొఫెసర్ స్వామిదాస్, చంద్రశేఖర్, కుల నిర్మూలన సంఘం నాయకులు లక్ష్మీనాగేశ్వర్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ప్రేమికులకు రాష్ట్ర ప్రభుత్వం పోలీసు టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కోరారు.

స్నేహితుడిని మోసం చేసిన వ్యక్తికి 12 నెలల జైలు

బర్కత్‌పుర, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడిని నమ్మించి అప్పు తీసు కుని మోసం చేసిన వ్యక్తికి కోర్టు 12 నెలల జైలుశిక్ష విధించిందని బాధితుడు తరఫు న్యాయవాది వి.నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్మన్‌ఘాట్ ప్రాంతానికి చెందిన ఆర్.శ్రీనివాసరావు వద్ద కాచిగూడ నింబోలిఅడ్డ ప్రాంతానికి చెందిన మాడిశెట్టి ధన్‌రాజ్(56) రూ.30లక్షల అప్పుగా తీసుకున్నాడు. సకాలంలో తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చి రూ.10లక్షలకు సంబంధించి రెండు చెక్కులు ఇచ్చాడు. ఆ చెక్కులు బౌన్స్ అయ్యాయి. దీనిపై 2019 ఆగస్టులో కాచిగూడ పోలీసులు కేసు కూడా నమోదు చేశారని ఆయన తెలిపారు. ఈ కేసు తీర్పు ఈనెల 11న నాంప ల్లిలోని 9వ మెట్రోపాలిటన్ కోర్టు ఇచ్చిందని ఆయన తెలిపారు. నిందితుడు మాడిశెట్టి ధన్‌రాజ్‌కు 12నెలల జైలుశిక్షతోపాటు రూ.36లక్షలు చెల్లించాలని తీర్పు ఇచ్చిందని ఆయన తెలిపారు.

బీసీ నేత నాగరాజుకు మాతృవియోగం



లక్ష్మీనర్సమ్మ (ఫైల్)

అంబర్‌పేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ బీసీ నాయకుడు, 120 బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు అంగరేక్లి నాగరాజుకు మాతృవియోగం జరిగింది. ఆయన మాతృమూర్తి అంగరేక్లి లక్ష్మీనర్సమ్మ కొన్నిరోజులుగా అనారో గ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతిచెందింది. ఆమె అంత్యక్రియలు అంబర్‌పేట హర్రాజీపెంట శ్మశానవాటి కలో నిర్వహించారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఫోన్‌లో నాగరాజును పరామర్శించారు. అంబర్‌పేటకు చెందిన పలువురు ప్రముఖులు ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం

● ఎమ్మెల్యే ముఠా గోపాల్



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సుధాకర్‌గుప్తా, రవియాదవ్ తదితరులు

రాంనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. తనను గెలిపిం చిన నియోజకవర్గం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండడంలో ఉన్న సంతృప్తి మరెందులో ఉండదన్నారు. బీఆర్ఎస్ సీని యర్ నాయకుడు వి.సుధాకర్‌గుప్తా, డి.రవి యాదవ్‌ల ఆధ్వర్యంలో శనివారం రాంనగ ర్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గోపాల్‌ను వి.సుధాకర్ గుప్తా, డి.రవియాదవ్ సన్మానించి, బర్త్ డే కేక్‌ను కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదినం సంద ర్భంగా నియోజకవర్గంలో సేవా కార్యక్రమా లు నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్త లకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ బలో పేతం కోసం అంకితభావంతో సేవలంది స్తున్న పార్టీ సీనియర్ నాయకుడు వి.సుధాక ర్‌గుప్తాకు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సుధాకర్ గుప్తా మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపాల్ నాయకత్వంలో నాలుగు దశాబ్దాలుగా పనిచే యడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, అడ్వకేట్ శరత్, శ్రీధర్‌చారి, వల్లాల శ్రీనివాస్‌యాదవ్, దీన్‌దయాల్‌రెడ్డి, కె.సురేం దర్, ఖదీర్, సత్యవర్ధన్ తదితరులు పాల్గొ న్నారు.

జీహెచ్ఎంసీ, ఆశావర్కర్లకు చీరలు పంపిణీ

బీఆర్ఎస్ అడిక్‌మెట్ డివిజన్ మహిళా నాయకురాలు అనురాధ సురేందర్, ప్రేమల తరెడ్డి ఆధ్వర్యంలో శనివారం అచ్యుత్‌రెడ్డిమా ర్గ్‌లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ బర్త్ డే కేక్‌కట్ చేశారు. జీహెచ్ఎంసీ, ఆశావర్కర్లకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు కె.సురేందర్, నేత శ్రీనివాస్, పవన్, రవియాదవ్, ఆకారం శ్రీనివాస్, అస్లాం, యూనస్ అబ్బు, మంగ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదినం సంద ర్భంగా బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆర్.మోజెస్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లను రాంనగర్ చౌరస్తాలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గోపాల్, బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ హాజరయ్యారు.

ఎమ్మెల్యే సారథ్యంలో ముషీరాబాద్ అభివృద్ధి

● బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్



పిల్లలకు, జీహెచ్ఎంసీ కార్మికులకు రేయిన్‌కోట్లు పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నేత శివముదిరాజ్, గోపాల్‌రావు, శ్రీధర్‌రెడ్డి తదితరులు

ముషీరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ముఠా గోపాల్ సారథ్యంలో ముషీరాబాద్ సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డి.శివముదిరాజ్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని ముషీరాబాద్ చౌరస్తాలో రేయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు టి.సోమన్, డివిజన్ నాయకులు బిక్షపతి యాదవ్, శ్రీనివాస్, జావిద్‌ఖాన్, సదా, వెంకటేశ్వర్‌రావు, మోహిన్, మురళీధర్ పాల్గొన్నారు.

● అఖిల్‌షా దర్గాలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్ రావు, మైనార్టీ కమిటీ నాయకులు కదీర్, మహ్మద్‌అలీ, జావిద్‌ఖాన్ ముఠా గోపాల్ ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేకపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ ఉపాధ్యక్షుడు, శంకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు మున్వర్‌చాంద్, అక్లక్ హుస్సే న్, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడి బోధనలను ఆచరించాలి :మాజీ ఎంపీ



బాగ్‌అంబర్‌పేటలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు, కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి తదితరులు



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిక్కడపల్లిలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్

రాంనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణుడి బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలని మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. శ్రీకృష్ణా ష్టమి సందర్భంగా శనివారం చిక్కడపల్లిలోని శ్రీవేంక టేశ్వరస్వామి దేవాలయం కామాన్ వీధిలో వినయ్ శర్మ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి జయంతి, బాలకిషన్‌శ ర్మ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని అంజన్‌కుమార్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో మైనంపల్లి ట్రస్ట్ చైర్మ న్ బద్దం మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల లోకేష్‌యాదవ్, మారిశెట్టి నర్సింగ్‌రావు, జగ దీష్, బాబురావు, పాండు, శివ, తరుణ్ పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో

బాగ్‌అంబర్‌పేట వైభవ్‌నగర్‌కాలనీలోని ఓ స్కూల్ లో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి చిన్నారులతో కలిసి ఆధ్యాత్మికకార్య క్రమం నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణతో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.



శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారులు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

ముషీరాబాద్: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్క రించుకుని భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలీ కాల నీలోని ప్రసిద్ధిగాంచిన ఆంజనేయస్వామి ఆల యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బింగి నవీన్, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీని వాస్‌రావు సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజ రైన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యా త్మిక భావన అలవర్చుకున్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు దీన్‌ద యాల్‌రెడ్డి, కృష్ణమూర్తి, బీఆర్ఎస్ యువజన కమిటీ అధ్యక్షుడు సాయికుమార్, కార్యదర్శులు కృష్ణ, సుధాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ యువ నేత జైసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు



శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



శాస్త్రీనగర్‌లో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

గోల్నాక, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): రానున్న 24 గంటలలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో శని వారం గోల్నాక డివిజన్‌లోని మూసీ, హుస్సేన్‌సాగర్ వరదనీటి నాలాకు ఆనుకొని ఉన్న శాస్త్రీనగర్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పర్య టించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో అనవసరంగా బయట తిరిగి సమస్యను కొని తెచ్చుకొవద్దని, అత్యవసర పనిఉంటేనే అన్ని జాగ్రత్తలు తీసుకుని వెళ్లాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోల్నాక డివిజన్‌లోని మూసీ పరీ వాహ ప్రాంతాలైన శాస్త్రినగర్, కృష్ణానగర్, న్యూకృష్ణానగర్, అంబేద్కర్ నగర్, సంజయ్‌గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, హైడ్రా అధి కారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే గోల్నాక తులసీనగర్‌కాలనీలోని తన కార్యా లయానికి తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు కాలేరు రాజు, సుధాకర్, ముడిగ నర్సిం గ్‌యాదవ్, బాలరాజు, శివరామకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

మాజీ ప్రధాని వాజ్‌పేయికి నివాళి

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బర్కత్‌పుర, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశంకోసం నిస్వార్థంగా జీవితాన్ని త్యాగం చేసి, ఎందరికో స్ఫూర్తి గా నిలిచారని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. వాజ్‌పేయి జీవితం నేటి తరాలకు మార్గదర్శకం అని, ఆయన సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లిందని, ముఖ్యంగా పేదల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపె ట్టారని కొనియాడారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బర్క త్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కన్నె ఉమాదేవి, వై.అ మృత, బీజేపీ నేతలు కన్నె రమేష్‌యాదవ్, ఎక్కాల నందు, యేడెల్లి అజయ్ కుమార్, సూర్యప్రకాష్ సింగ్, సి.వినోద్ యాదవ్, వనం రమేష్, చిట్టి శ్రీధర్, కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

●బర్కత్‌పుర: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సంద ర్భంగా కాచిగూడ నింబోలిఅడ్డలోని డివిజన్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం కార్పొరే టర్ కన్నె ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. బీజేపీ నేతలు బల్వీర్, అరవింద్, క్షీరసాగర్, ఎస్ఎస్.రాం, భీమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో..

నల్లకుంట: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పి.నాగరాజు ఆధ్వ ర్యంలో శనివారం డివిజన్‌లోని రెడ్‌బిల్డింగ్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఏడెల్లి అజయ్‌కుమార్, జి.మల్లేష్, ఈఎస్.ధనుంజయ, పి.గోవర్ధన్‌రెడ్డి, డి.వెంకటేష్, కె.చంద్రశేఖర్, జగన్, ఇ.బాలకృష్ణ, ఇ.యోగేష్ గౌడ్, పర్మేష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట: మాజీప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి అంబర్ పేట బీజేపీ నేతలు పి.నరేష్‌గౌడ్, దాసోజు నాగభూషణంచారి, మైలారం రాజు, వెంకటస్వామిగౌడ్, కృష్ణముదిరాజ్ తదితరులు నివాళులర్పించారు.

18న సర్దార్ పాపన్న జయంతి

రాంనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మూసేసిన కల్లు గీత దుకాణాలను ప్రభుత్వం వెంటనే తెరిపించాలని గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఈనెల 18న చిక్కడపల్లిలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఐయిలి వెంక న్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యేలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్దార్ పాపన్న జయంతి వేడుకలను జయ ప్రదం చేయాలని కోరారు. గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారా యణగౌడ్, వైస్‌చైర్మన్ విజయ్‌కుమార్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.


టీజేవీఎస్ నగర అధ్యక్షుడిగా క్రాంతి కుమార్

బర్కత్‌పుర, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య(టీజేవీఎస్)హైదరాబాద్ నగర అధ్యక్షుడిగా కాచిగూడ డివిజన్‌కు చెందిన గుమ్మడి క్రాంతికుమార్ నూతనంగా నియమితులయ్యారు. జాగృతి అధ్య క్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నియామక ఉత్తర్వులను జారీచేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ.. నగరంలో జాగృతి విద్యార్థి సమా ఖ్యను బలోపేతం చేసి విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తామ న్నారు. ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. గురుకుల హాస్టల్స్‌లో నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు.

టీజేఎం క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డేవిడ్‌రాజ్

రాంనగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాగృతి మైనారిటీ క్రిస్టి యన్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ముషీరాబాద్ నియోజకవర్గం రాంనగర్‌కు చెందిన జాగృతిసీనియర్ నాయకుడు జి.డేవిడ్‌రాజ్ నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత శనివారం ప్రకటిం చారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతిని పటిష్టం చేయడానికి తనవంతు కృషిచేస్తానన్నారు. క్రిస్టియన్ మైనారిటీలందరూ ఎమ్మెల్సీ కవితకు మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం జాగృతి పక్షాన పోరాటం చేస్తామన్నారు.

కృష్ణస్వామి ముదిరాజ్‌కు నివాళి



కృష్ణస్వామి ముదిరాజ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అంబర్‌పేట ముదిరాజ్ సంఘం నాయకులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర మాస్టర్‌ప్లాన్ రూప కర్త, హైదరాబాద్ మొదటి మేయర్‌గా కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చేసిన సేవలు నగర వాసులు చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటున్నారని అంబర్‌పేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల బాలరాజ్ ముదిరాజ్ అన్నారు. అంబర్‌పేట ముదిరాజ్‌సంఘం ఆధ్వర్యంలో క్రిష్ణ స్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా శనివారం బాపునగర్ చెన్నారెడ్డినగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బాన్నే మల్లేష్ ముదిరాజ్, జోగు కిషన్, కోళ్ల పృథ్వి, డెంకల వెంకటేస్, గువ్వల కృష్ణ, కోళ్లరాజు ముదిరాజ్‌లు పాల్గొన్నారు.